
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## రాష్ట్ర రవాణాశాఖామంత్రిని కలిసిన కావలి ఎమ్మెల్యే దగుమాటి



**కావలి, నవంబర్21 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రరవాణా, క్రీడా, యువజనశాఖామంత్రి మదనపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డిని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి కలిశారు. గురువారం అమరావతిలోని సెక్రటేరియట్‌లో మంత్రిని కలిసి కావలినియోజకవర్గంలోని పలుసమస్యలను ఆయనదృష్టికి తీసుకువెళ్లారు. కావలి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని మంత్రినికోరారు. కావలి ఎమ్మెల్మే దగుమాటి ద్వారా సమస్యలను తెలుసుకున్న మంత్రి సానుకూలంగా స్పందించారు.

## ఉన్నత పాఠశాలల పనివేళల మార్పు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి



**నెల్లూరు,నవంబరు21 ప్రభాతవార్త-విద్య** రాష్ట్రంలోని ఉన్నత పాఠశాలల పనివేళల్లో మార్పు చేయ్యాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణం పునరాలోచించుకోవాలని తూర్పురాయల సీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం శాసనసభలో ఎమ్మెల్సీ సబాపతిని ఉద్దేశించి మాట్లాడారు. గతంలో రాష్ట్రంలో ఉన్నత పాఠశాలల పని వేళలు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉండేదన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోని వచ్చిన వెంటనే ఈ పనివేళలను ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పెంచుతూ ఉత్తర్వులు కూడా ఇవ్వటం జరిగిందన్నారు. ఇలా ఇష్టానుసారంగా సమయవేళలు మార్పు చేయటం వలన విద్యార్థులపై ఒత్తిడి, సరైన రవానా సదుపాయం, బాలికల భద్రత, మహిళా ఉపాధ్యాయుల సమస్యలు ఉంటాయన్నారు. దీనిపై విద్యావేత్తలు, మానసిక వేత్తలు, ఉపాధ్యాయ సంఘాలు లో సంప్రదింపులు జరిపి ఉంటే బాగుండేదన్నారు. వెంటనే దీనిపై ప్రభుత్వం స్పందించాలని ఆయన కోరారు.

## జడ్పీ సీఈఓగా విద్యా రమ బాధ్యతలు స్వీకరణ





**నెల్లూరు అర్బన్, నవంబర్ 21, ప్రభాతవార్త** జిల్లా ప్రజా పరిషత్ ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మని, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతనంగా నియమతులైన జిల్లా ప్రజా పరిషత్ సీఈవో ఎం. విద్యారమ మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వ బదిలీల్లో భాగంగా ,గెజిటెడ్ ఇన్స్రక్టర్ ఈ టి సి శ్రీకాళహస్తి లో పనిచేస్తూ నెల్లూరు జిల్లా పరిషత్ సీఈఓగా బదిలీ అయ్యారు. గురువారం బాధ్యతలు స్వీకరించారు. సెలవులో ఉన్న జడ్పీ సీఈఓ ఖాదర్బాషా డి ఎల్ డి ఓ నగరి బదిలీ అయ్యారు.

## పబ్లిక్ హెల్త్ వర్కర్ గా కె.చెంచయ్యకు కారుణ్య నియామక ఉత్తర్వులు




**నెల్లూరు కార్పొరేషన్,నవంబర్ 21,ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగంలో పబ్లిక్ హెల్త్ వర్కర్ గా విధులు నిర్వహిస్తూ మరణించిన కల్లూరి. రమణయ్య స్థానంలో అతని కుమారుడు కల్లూరి,చెంచయ్యకు కారుణ్య నియామకం కింద పబ్లిక్ హెల్త్ వర్కర్‌గా నియామకం కల్పిస్తూ కమిషనర్ సూర్య తేజ గురువారం ఉత్తర్వులను అందజేశారు. కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో జరిగిన ఈ కార్యక్రమంలో సంబంధిత విభాగం సూపరింటెండెంట్ సులోచన పాల్గొన్నారు.

## మంత్రి ఆనం సహకారంతో సిమెంట్ రోడ్డు పనులకు శ్రీకారం




**సంగం నవంబర్ 21 ప్రభాతవార్త** సంగం మండలం గాంధీజనసంఘం గ్రామంలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సహకారంతో ఎన్ఆర్ఇజిఎస్ కింద 5 లక్షల రూపాయాలతో సిమెంట్ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టినట్లు టిడిపినాయకులు మానికల కృష్ణమూర్తి తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గోన్న 9 వ క్లస్టర్ ఇంచార్జి బాణా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతు తెలుగుదేశం ప్రభుత్వం హయంలో సంక్షేమం,అభివృద్ధిని రెండింటిని సమానం చేస్తు ముందుకు వెళుతున్నారని అన్నారు. దేవాదేయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సహకారంతో ఆత్మకూరు నియోజకవర్గం అనూహ్యారీతిలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఆమస ప్రసాద్, గడ్డం శంకర్, తిరువీధి ఏడుకొండలు, ఏలిచెర్ల వెంకరమణయ్య, ఎలిచర్ల లావణ్య, అత్తిపాటి సీనయ్య, చొక్కా శ్రీనయ్య, ఇండ్ల వెంకటరమణమ్మ, గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

## సన్నపురెడ్డి సురేష్‌రెడ్డిని సన్మానించిన బుచ్చి బిజెపినేతలు



**బుచ్చి నవంబర్ 21 ప్రభాతవార్త** బిజెపి కిసాన్‌మోర్చ జాతీయ ఉపాధ్యాక్షులు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి ఆర్టీసి జోనల్ ఛైర్మన్‌గ నెల్లూరు ఆర్టీసి డిపోలో బాద్యతలు స్వీకరించిన సందర్బంగా బుచ్చిరెడ్డిపాళెం నాయకులు ఆయనకు శాలువకప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం అర్బన్ అద్యక్షులు రామిశెట్టి మోహన్‌బాబు, జిల్లా కార్యదర్శి కాసా శ్రీనివాసులు ,ఓబిసి మోర్చ జిల్లా కార్యదర్శి సోమ లక్ష్మయ్య ,ఇమ్మడిశెట్టి పెంచలబాబు, బిజెపి బుచ్చిరెడ్డిపాళెం అర్బన్ నాయకులు పాల్గోన్నారు.


## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, నవంబర్21 ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి గురువారం సాయంత్రానికి 5000 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో70.837టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 400, ఎన్ఎఫ్‌సికి 700, పెన్నా డెల్టాకు 1050, కండలేరు వరద కాలువకు2600 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.6మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# చుంచులూరులో భూ కుంభకోణం

**మర్రిపాడు, నవంబర్21, ప్రభాతవార్త :** ఎక్కడైనా చెట్లు పెరుగుతాయి.. జీవరాశులు పెరుగుతాయి.... కానీ భూమి పెరుగుదల ఎక్కడా వినలేదు... కనలేదు. జిల్లాలోనే మర్రిపాడు మండలం చుంచులూరు భూ కుంభకోణంలో రెవెన్యూ అధికారుల మాయాజాలం సంచలనం కల్గిస్తోంది. ముడుపులకు ఆశపడి గతంలో పనిచేసిన అధికారులు చేతివాటాన్ని ప్రదర్శించి రికార్డులను తారుమారు చేసి రికార్డుల్లో ఉండాల్సిన భూమికంటే కాగితాల్లో భూమిని పెంచి చూపించి ఒక సరికొత్త కుంభకోణానికి తెరతీశారు. చుంచులూరు గ్రామస్తులు , రెవెన్యూ వర్గాలు సేకరించిన సమారం మేరకు వివరాలిలా ఉన్నాయి.చుంచులూరు గ్రామ రెవెన్యూలో భౌగోళికంగా భూ విస్తీర్ణం పరంగా ఆర్ఎస్ఆర్ (డైగ్లాట్) ప్రకారం గ్రామం యొక్క పూర్తి విస్తీర్ణం లేదా గుడికట్టు 4020.81 ఎకరాలు కానీ ఆ రెవెన్యూ ప్రస్తుత వెబ్‌లాండ్ అడంగల్ ప్రకారం 8326.50ఎకరాలుగా నమోదై ఉంది. దీంతో ఏకంగా భూమి ఎలా పెరుగుతుందనేది అంతుపట్టని ప్రశ్నగా మారింది. 4వేలుగా ఉన్న భూమి 8వేలకు ఎలా పెరిగిందో పరిశీలకులకు అంతుబట్టక తలలు పట్టుకుంటున్నారు. ఇది ఎలా సాధ్యం, భూమి చేతులుమారుతుంది, హద్దులు మారుతాయి కానీ ఏకంగా భూమి ఒక్కసారిగా 4వేల ఎకరాలు ఎలా పెరుగుతాయని గ్రామస్తులు తలలు బాదుకుంటు న్నారు. మర్రిపాడు రెవెన్యూకార్యాల యంలో గతంలో పనిచేసిన రెవెన్యూ అధికారులు ఆ గ్రామంలోని కొందరు భూకబ్జాదారులకు అండగా నిలిచి సహకారమందించినట్లు సమాచారం. అధికారుల అండచూసుకొని భూకబ్జాదారులు తమ అడ్డాను భారీగా విస్తరించుకున్నారు.ప్రభుత్వ భూములను రికార్డుల్లో తమ కుటుంబ సభ్యులు, వారసుల పేరుతో నమోదు చేసుకున్నారు. చుంచులూరు గ్రామానికి అతిసమీపంలో మూడు నేషనల్ హైవేలు పోవడంతో దనదాహానికి కక్కుర్తిపడిన కొందరి కన్ను విలువైన భూములపై పడింది. దీంతో కాసులతో అధికారులను లోబరుచుకొని వందల ఎకరాల ప్రభుత్వ భూములను వెబ్‌లాండ్ అడంగల్‌లో ఇప్పించుకున్నారని వార్తలు వస్తున్నాయి. ఈ భూముల వ్యవహారంలో వర్గాల మధ్య ఆదిపత్యపోరుకు ఘర్షణ వాతావరణాలకు కూడా దారితీస్తున్నాయి. ఇటీవల నేషనల్ హైవే సమీపాన చుంచులూరు సచివాలయం వెనుకవైపున సర్వే నెంబర్ 140 పూర్తి విస్తీర్ణం 6.66ఎకరాలను కొందరు ఆక్రమించినట్లు తహసిల్దార్ దృష్టికి రావడంతో ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు పెట్టినట్లు సమాచారం. గ్రామంలో ప్రస్తుతం ప్రభుత్వం తరపున బడి,గుడి ఏదైనా ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన భవనాలు కట్టుకోవడానికి కూడా సెంటు ప్రభుత్వ స్థలం కూడా ఖాళీగా కనిపించకపోవడం గమనార్హం. చుంచులూరు సమీపంలోనే పడమటినాయుడుపల్లి గ్రామంలో హైలెవల్ కెనాల్‌కు సంబంధించిన బాలెన్సింగ్ రిజర్వాయర్ ఏర్పాటు చేయడంతో ఆగ్రామం పూర్తిగా భవిష్యత్తులో ముంపు గ్రామంగా అధికారులు గుర్తించారు. దీంతో ఆగ్రామంలో అన్ని రకాల ప్రభుత్వ అభివృద్ధి కార్యకలాపాలను , నూతన భవన నిర్మాణాలను నిలిపివేసి ఆర్ఎన్ఆర్ ప్రక్రియ జరుగుతోంది. ఈనేపథ్యంలో పునరావాస సౌకర్యాల కల్పనలో భాగంగా పడమటినాయుడుపల్లి గ్రామస్తులను చుంచులూరు గ్రామంలో స్థలాలు ఏర్పాటు చేసి వసతులు ఏర్పాటు చేయాలనే ఆలోచనలో గతంలో ప్రభుత్వ అధికారుల పరిశీలనలో ఉండేది. ప్రస్తుతం గ్రామంలో ఆ పరిస్థితి లేకపోవడంతో పడమటినాయుడుపల్లి గ్రామస్తులకు ఎక్కడ పునరావాసం కల్పించాలో అధికారులకు పెనుసవాలుగా మారింది.



మొత్తంగా చుంచులూరు భూ కుంభకోణం, రెవెన్యూ అధికారుల మాయాజాలంపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. విచారించి చర్యలు తీసుకుంటాం - ఇన్‌చార్జ్ తహసిల్దార్ చుంచులూరు రెవెన్యూలో భూ కుంభకోణం - భూ మాయాజాలంపై మర్రిపాడు ఇన్‌చార్జ్ తహసిల్దార్ ఎం.అనిల్‌కుమార్ యాదవ్‌ను 'ప్రభాతవార్త' వివరణ కోరగా ఆర్ఎస్ఆర్‌లో విస్తీర్ణం, డైగ్లాట్‌లో పూర్తిగా వ్యత్యాసమున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామంలో రీసర్వే నిర్వహించి సమస్య పరిష్కారం చేస్తామన్నారు. రికార్డులు లేకుండా ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారి వివరాలను తెలుసుకొని నోటీసులు జారీ చేసి హెచ్చరికబోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు.

## జిల్లా పారిశ్రామికాభివృద్ధికి ఇతోధికంగా తోడ్పడాలి



**నెల్లూరు అర్బన్, నవంబర్ 21, ప్రభతవార్త** గురువారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో జిల్లా పారిశ్రామిక, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వివిధ పరిశ్రమలకు సంబంధించిన భూ సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. అదేవిధంగా జిల్లాకు మంజూరైన క్లస్టర్ల సమస్యలపై దృష్టి సారించి, తొందరలో గ్రౌండింగ్ అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ప్రింటింగ్ మరియు నోట్‌బుక్ తయారీ క్లస్టర్ కు సంబంధించి రెవిన్యూ, అటవీ శాఖ అధికారులు ఉమ్మడి తనిఖీలు నిర్వహించి తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వివిధ శాఖల్లో పెండింగ్లో ఉన్న అనుమతులను పరిష్కరించుటకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రధానమంత్రి ఉద్యోగ కల్పన పథకం ద్వారా గ్రామీణ ప్రాంత యువతను ప్రోత్సహించాలన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు విరివిగా రుణాలు మంజూరు చేయాలన్నారు. జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి, పరిశ్రమల స్థాపనకు అవసరమైన చర్యలు వేగవంతంగా తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఈనెల 29 నుండి జిల్లాలో ఎమ్ ఎస్ ఎం ఇ సర్వే నిర్వహించుటకు క్షేత్ర సాయి న బృందికి తగు శిక్షణనివ్వాలన్నారు. ఈ సమావేశంలో డి ఐ సి జియం మారుతి ప్రసాద్, ఎ పి ఐ ఐ సి జెడ్ యం శేఖర్ రెడ్డి, నెల్లూరు ఆర్ డి ఓ అనూష, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కావలి జగనన్న ఇళ్లస్థలాల కుంభకోణంపై సిబిసిఐడి విచారణ చేపట్టాలి

### అసెంబ్లీలో డిమాండ్‌చేసిన కావలి ఎమ్మెల్యే దగుమాటి

**కావలి, నవంబర్21 ప్రభాతవార్త** కావలి ముసునూరు జగనన్న మెగాలేఔట్లో జరిగిన అవినీతిపై సిబిసిఐడి విచారణ చేపట్టాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి డిమాండ్‌చేశారు. అసెంబ్లీ సమావేశంలో గురువారం ఆయన తన వాణిని వినిపించారు. కావలి మాజీఎమ్మెల్యే అవినీతిపై విచారణ చేపట్టాలన్నారు. జగనన్న కాలనీలపేరుతో సేకరించిన 192 ఎకరాల భూకుంభకోణంపై సిబిసిఐడి దర్యాప్తుచేపట్టాలన్నారు. కావలి నియోజకవర్గం చాలా ప్రశాంతమైందన్నారు. 2019 - 24 మద్యకాలంలో వైసిపిపాలనలో విధ్వంసకర నియోజకవర్గంగా మారిందన్నారు. జగనన్న కాలనీలు ఏర్పాటుచేయదలచిన ప్రాంతంలో కావలి మాజీఎమ్మెల్యే ముందస్తుగా రైతులనుండి ఎకరాపోలం కేవలం 13లక్షలకే కొనుగోలుచేశారన్నారు. ఆయన డ్రైవర్లు, ఇంట్లో పనిచేస్తున్నవారి పేరుమీద రిజిస్టర్ చేయించడం జరిగిందన్నారు. మాజీ ఎమ్మెల్యే సతీమణి, ఆయన కుమార్తె బ్యాంక్ అకౌంట్లనుండి డబ్బులుతీసి ఈ రిజిస్ట్రేషన్లు చేయడం జరిగిందన్నారు. ఇన్‌సైడ్ ట్రేడింగ్ చేయడం జరిగిందని తెలిపారు. రైతులవద్దనుండి ఎకరాను 13లక్షలకు కొన్న మాజీఎమ్మెల్యే ప్రభుత్వానికి మాత్రం ఎకరాను 50లక్షలకు అమ్మడం జరిగిందన్నారు. వైసిపిపాలనలో భారీ అవినీతికి మాజీ ఎమ్మెల్యే పాల్పడడం జరిగిందన్నారు. ఈ వ్యవహారాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నించిన ఆనాటి జిల్లాకలెక్టర్‌ను తన పలుకుబడితో బదిలీచేయించారన్నారు. మొత్తం 8779మంది లబ్దిదారులుండగా కేవలం 1560 మాత్రమే ఇళ్లుకట్టడం జరిగిందన్నారు. మిగిలిన ఇళ్లు ఇంకా పూర్తిచేయలేదన్నారు. ఆ ఇళ్లల్లో కేవలం పదిహేనుమంది మాత్రమే చేరారన్నారు. భారీ అవినీతి జరిగిన ఈ వ్యవహారంపై సిబిసిఐడి విచారణ జరిపించాలని అసెంబ్లీలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తనదైన శైలిలో డిమాండ్‌చేశారు. అలాగే ఈ జగనన్న లేఔట్ భూమికొండప్రాంతమన్నారు. 11 అడుగులమేర ఎత్తు



ఉన్న ఈ ప్రాంతాన్ని చదునుచేసి గ్రావెల్‌ను అక్రమంగా ఇతరప్రాంతాలకు తరలించి భారీగా సొమ్ముచేసుకోవడం జరిగిందని ఎమ్మెల్యేదగుమాటి తెలిపారు. సమగ్రవిచారణ చేపట్టాలని ఆయన కోరారు.


## ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠినచర్యలు : ఆర్‌డిఓ పావని

**మర్రిపాడు, నవంబర్21 ప్రభాతవార్త :** ఆత్మకూరు రెవెన్యూ సబ్‌డివిజన్ పరిధిలో ఎవరైనా ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఆత్మకూరు ఆర్‌డిఓ బి.పావని హెచ్చరించారు. మర్రిపాడు మండలం పొంగూరు గ్రామంలో గురువారం ఆమె పొలాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మర్రిపాడు మండలంలో కొన్ని రెవెన్యూ గ్రామాల్లో ఆర్ఎస్ఆర్ రికార్డుకు , వెబ్‌లాండ్‌లో రికార్డు అయిన నమోదుకు భూ విస్తీర్ణంలో చాలా వ్యత్యాసం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయన్నారు. ఈనేపథ్యంలో అలాంటి రెవెన్యూ గ్రామాల్లో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామ సభలు నిర్వహించి రీసర్వే నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందుకు సంబంధించిన మౌళిక ఆదేశాలను ఆయా తహసిల్దార్‌లకు ఇచ్చామన్నారు. పొంగూరు రెవెన్యూలోని సర్వే నెంబర్ 1293 పొలానికి సంబంధించి ఆర్ఎస్ఆర్ విస్తీర్ణానికి , వెబ్‌లాండ్ విస్తీర్ణానికి వ్యత్యాసం ఉన్నట్లు పత్రికల్లో వచ్చిందన్నారు. దీంతో పొలాన్ని క్షేత్రపరిశీలన జరిపామన్నారు. ఈపొలానికి సంబంధించి హక్కుదారులకు మండల తహసిల్దార్‌ను నోటీసులు జారీ చేసి రెవెన్యూకోర్టు నిర్వహించి పొలానికి సంబంధించిన వివరాలను తెలుసుకొని అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించామని ఆర్‌డిఓ పావని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల సర్వేయర్ , స్థానిక సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆర్టీసీ సంస్థ ప్రతిష్టను పెంచేందుకు కృషిచేస్తాం

### సంస్థ అభివృద్ధికి అందరూ కష్టపడి పనిచేయ్యాలి
### సన్నపరెడ్డి ప్రమాణస్వీకారంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ వెల్లడి



**నెల్లూరు, నవంబరు 21 ప్రభాతవార్త- విద్య** ఆంధ్ర ప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ప్రతిష్టను పెంపొందించేందకు తమ వంతు కృషిచేస్తామని సంస్థ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణరావు పేర్కొన్నారు. గురువారం నగరంలోని స్దానిక ఆర్టీసీ ప్రధాన బస్టాండులో అంగరంగ వైభవంగా నిర్వహించిన ఆర్టీసీ నెల్లూరు జోనల్‌ఛైర్మన్ గా సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఆర్టీసీని బలోపేతం చేసి,అభివృద్ధి పదంలో నిడిపేందుకు అధికారుల, కార్మికులు కష్టపడి పనిచేయ్యాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అందించేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, త్వరలోనే ఈ పదకాన్ని అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలోని ప్రతి మారు మూల ప్రాంతాన్నికి బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసి తద్వారా ప్రజలకు దగ్గర అయ్యేందుకు మరింత పాటుపడుతున్నామన్నారు. బస్సు చార్జీలను తగ్గించేందకు ప్రతిపాధలను పరిశీలిస్తున్నామని, తమ సంస్థ పరిధిలో నూతనంగా 7వేల ఉద్యోగాలు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోనున్నామని తెలిపారు. జోనల్ ఛైర్మన్‌గా పదవీ బాధ్యతలను స్వీకరించిన అనంతరం సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి మాట్లాడుతు అధికారులతో ఎప్పటి కప్పుడు సమన్వయం చేసుకుంటూ సంస్థ అభివృద్ధికి బాటలు వేయనున్నామన్నారు. నెల్లూరు జోన్ పరిధిలో ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, పేర్కొన్నారు. ప్రస్తుతంరాష్ట్రంలోనే నెల్లూరు జోన్ లాబాల బాటలో ఉందని ఇందుకు కృషిచేస్తున్న అందరికి శుబాకాంక్షలు తెలిపారు. అలాగే ఈ జోన్‌ను లాబాల బాటలో రాష్ట్రంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్టీసీ నెల్లూరు జోన్ అభివృద్ధికి ప్రభుత్వం నుండి కావాల్సిన నిధుల సేకరణకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. తనపై నమ్మకంతో ఈ అవకాశాన్ని అందించిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెలూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, డిప్యూట మేయర్ రూప్‌కుమార్ యాదవ్, నాయకులు సన్నపరెడ్డి దయాకర్‌రెడ్డి, వంశీరెడ్డి, నూనె మల్లిఖార్జున యాదవ్, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, భరత్‌కుమార్‌యాదవ్, కర్నాటి ఆంజనేయరెడ్డి, గంగినేని కృష్ణయ్య, రాధాకృష్ణారెడ్డి, మధుసూదర్‌రెడ్డి, ఆర్టీసీ ఈడి వి.వెంకటేశ్వరరావు, మురళీబాబు, డిఎం మురళీకృష్ణ, షమీమ్, తదితరులు పాల్గొన్నారు.

**నూతన బస్సుల ప్రారంభం :** ఆర్టీసీ జోనల్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి గురువారం నగరంలోని ప్రధాన బస్టాండులో 4 నూతన సూపర్‌లగ్జరీ బస్సులను, 1 ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంబించారు. సంస్థ అభివృద్ధి కోసం కూడా ఓ కార్మికునిలా కష్టపడతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తనపై నమ్మకంతో ఇచ్చిన అవకాశాన్ని నిలబెట్టు కుంటామన్నారు.

**నగరంలో భారీ ర్యాలీ :** ఆర్టీసీ జోనల్ ఛైర్మన్‌గా గురువారం పదవీ బాధ్యలు స్వీకరించిన సందర్బంగా నగరంలోని స్దానిక విఆర్‌సి సెంటర్ నుండి బిజేపి, తెలుగుదేశం, జనసేన నేతలు, కార్యకర్తలు బారీ ర్యాలీని నిర్వహించారు. విఆర్‌సి నుండి సన్నపరెడ్డి ర్యాలీ ఆర్టీసీ వరకు సాగింది. అనంతరం అతిరధ మహారదుల సమక్షంలో సురేష్‌రెడ్డి ఆర్టీసీ జోనల్ ఛైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు.



## కావలిలో ఓటర్ల సవరణ, నమోదు జరుగుతోంది

### బియల్‌ఓలకు ప్రజలు సహకరించాలి



**కావలి, నవంబర్21 ప్రభాతవార్త :** కావలి మున్సిపాలిటిపరిధిలో ఓటర్ల సవరణ, నమోదు ప్రక్రియ జరుగుతొందని కావలి మున్సిపల్ కమీషనర్ జి.శ్రావణ్‌కుమార్ తెలిపారు. గురువారం కావలి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియాసమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిఒక్క ఓటరు మీ పోలింగ్‌స్టేషన్ పరిధిలో ఓటు ఉండేలా చూసుకోవాలని ఆయన ఓటర్లను కోరారు. గత అసెంబ్లి ఎన్నికలలో ఓట్లు వేరేవార్డుల్లో ఉన్నాయన్న ఫిర్యాదులు చోటుచేసుకున్నాయన్నారు. అందుచేత బియల్‌ఓలు ఇల్లిల్లు తిరిగి కావలి మున్సిపాలిటిపరిధిలో ఓటర్లసవరణ, నమోదు ప్రక్రియ జరుగుతుందన్నారు. ఈ నెల 27వ తేదీలోపల మీఓటు మీ పోలింగ్‌స్టేషన్ పరిధిలో ఉండేలా అర్జీ బియల్‌ఓలకు ఇవ్వాలని ఆయన కోరారు. కావలి మున్సిపాలిటి పరిధిలోని వందపోలింగ్ స్టేషన్ల పరిధిలో బియల్‌ఓలు ఓటర్ల సవరణ, నమోదు చేస్తున్నారన్నారు. 2024 ఓటరుజాబితా ప్రతిఒక్క పోలింగ్‌స్టేషన్లో ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేవిధంగా సర్వేజరుగుతుందన్నారు. ఓటుబదిలీకి పారమ్-8 ద్వారా, కొత్తఓటు నమోదుకు పారమ్-6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. పోలింగ్‌స్టేషన్ పరిధిలోనే ఓటు ఉండేలా ప్రజలు సచివాలయాలను, బియల్‌ఓలను సంప్రదించాలన్నారు. సంక్షేమపథకాలు లబ్దిదారులకు అందించేందుకు బ్యాంకు ఖాతాలకు ఆధార్ లింక్‌కాకపోవడంతో కొన్ని ఇబ్బందులు చోటు చేసుకున్నాయన్నారు.

## ముగిసిన 57వ గ్రంధాలయ వారోత్సవాలు




**ఉదయగిరి, నవంబర్ 21,ప్రభాతవార్త :** ఉదయగిరి మండల శాఖ గ్రంధాలయంలో గురువారం 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ముగిశాయి.ఈ సందర్భంగా అధ్యాపక, ఉపాధ్యాయ సిబ్బందికి లైబ్రేరియన్ ఏ.సునీల్ కుమార్ శాలువాతో సత్కరించారు. అనంతరం వారం రోజుల పాటు జరిగిన గ్రంధాలయ వాఓత్సవాల్లో పలు పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు గ్రంధాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి రోజు విద్యార్థులు గంటపాటు గ్రంధాలయాలకు వచ్చి పుస్తక పఠనం గావించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ లైబ్రేరియన్ ఫజురుల్లా పాల్గొన్నారు.

## ఆర్‌జేడి లింగేశ్వర్‌రెడ్డిని సత్కరించిన అపస్మా నాయకులు



**నెల్లూరు,నవంబరు21 ప్రభాతవార్త-విద్య :** గురువారం నెల్లూరు నగరానికి విచ్చేసిన ఆర్‌జేడీ లింగేశ్వర్‌రెడ్డిని జిల్లా అపస్మా ఆధ్వర్యంలో నాయకులు కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్‌జేడీ మాట్లాడుతు జిల్లాలో ప్రయివేట్ పాఠశాలల సమస్యల సాధనకు తన వంతు కృషిచేస్తామన్నారు. పాఠశాలల గుర్తింపును పొడిగింపులో సత్వరంగా చర్యలు తీసుకుంటామన్నారు. అపస్మా జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీధర్ మాట్లాడుతు నిజాయితీ కలిగిన అధికారులు చాలా అరుధుగా ఉంటారని, ఈ అంశంలో ఆర్‌జేడీ లింగేశ్వర్‌రెడ్డి ప్రధమ వరుసలో ఉంటారన్నారు. జిల్లాలోని పాఠశాలల నిర్వాహకుల సమస్యలు ఆర్‌జడీ ధృష్టికి తీసుకువెల్లిన వెంటనే సమస్యల సాధనకు పాటుపడ్డారాని ఆర్‌జేడీని కొనియాడారు. ఆర్‌జేడీని సత్కరించిన వారిలో జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీరావు, అపుస్మా రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు నేతాజీ సుబ్బారెడ్డి, నగర కోశాధికారి అభిషేక్‌రెడ్డి, కోవూరు నియోజకవర్గ కార్యదర్శి మల్లేశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## మాలల చైతన్య సభ



కందుకూరు, నవంబర్ 21, ప్రభాతవార్త : కందుకూరు మండలంలోని మాచవరం గ్రామంలో మాలల చైతన్య సభ 18వ రోజు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాలల చైతన్య సభకు మెడబలిమి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిదులుగా నియోజకవర్గ మాల ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రమేష్, మాల ఉద్యోగుల సంఘ గౌరవ సలహాదారులు డీసీహెచ్ మాలకొండయ్య, మాల ఉద్యోగుల సంఘ కార్యదర్శులు మద్దులూరి రమణయ్య, గేరా సంగ్రామ్, వీవీ పాలెం మండల కన్వీనర్ లింగాబత్తిన బాలాజీ, మదన గోపాలపురం గ్రామ కన్వీనర్ మన్నెం కిరణ్, ఆర్టీసీ ఉద్యోగులు రమణయ్య, తదితరులు పాల్గొన్నారు. రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని పిలువురు పలువురు పిలుపునిచ్చారు.

## అయ్యప్ప భక్తులకు అన్నదానం



**విడవలూరు, నవంబర్ 21, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో వెలసియున్న శ్రీ దత్తాత్రేయ సాయిబాబాకు కార్తీక మాసం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. స్వామి వారికి ఉదయం అభిషేకం, పాలాభిషేకం, కుంకుమ అర్చన, పూల అలంకరణ చేశారు. భక్త భజన మండలి వారిచే భక్తి గీతాలు ఆలపించారు. మధ్యాహ్నం అన్నదానం, రాత్రిపల్లకి సేవకార్యక్రమాలు ఉభయకర్తలు బడతల ప్రసాద్ దంపతులు వ్యవహరించారు. భక్తులు, అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మధు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ ఆఫీస్ పరిధిలో పెట్రోల్ బంకు నిర్మాణం సరైనది కాదు..?



**కందుకూరు, నవంబర్ 21, ప్రభాతవార్త :** కందుకూరు రెవెన్యూ ఆఫీస్ పరిధిలో పెట్రోల్ బంకు నిర్మాణం చేయాలని చేస్తున్న ప్రయత్నాలను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ కందుకూరు నియోజకవర్గం అభివృద్ధి మండలి ఆధ్వర్యంలో గురువారం మండల తహశీల్దార్‌ను కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. పెట్రోల్ బంకును దాదాపు పది పైగా ప్రభుత్వ ఆఫీసులు ఉన్న ప్రాంగణంలో నిర్మించాలని తీవ్ర ప్రయత్నం చేయడం సరైంది కాదు. ప్రభుత్వం వారు చెబుతున్నట్లు రెవెన్యూ పరిదిలోని ఈ బంకును నిర్మించాలని అనటం ఆక్షేపనీయం. పెట్రోల్ బంకు నిర్మాణం వలన ప్రభుత్వ ఆఫీసుల కార్యకలాపాలకు తీవ్ర విఘాతం కలుగుతుంది. అదే విధంగా శతాబ్దాల చరిత్ర కలిగిన చెట్లను నరకడం వల్ల పర్యావరణానికి తీవ్రమైన హానీ ఏర్పడుతుంది. ముఖ్యంగా నిత్యం రద్దీ ట్రాఫిక్ ఉన్న ఓవీ రోడ్డుకి ఆనుకుని ఉన్నటువంటి ఈ ప్రాంతంలో పెట్రోల్ బంకు నిర్మాణం చేయడం వలన చుట్టూ ప్రభుత్వ ఆఫీసులకు గాని, నివాస ప్రాంతాలకు గాని దగ్గరలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు గాని రక్షణ ఉండదు. నిత్యం ట్రాఫిక్ వల్ల అనేక ఇబ్బందులు ఏర్పడి పాదాచారులకు సురక్షితం లేకుండా పోతుందని, రోడ్డు సైడు ఉన్న చిరు వ్యాపారుల జీవనోపాధి కోల్పోతారని అభివృద్ధి మండలి ఆక్షేపిస్తుంది. తహశీల్దార్ స్పందిస్తూ గతంలోనే పెట్రోల్ బంకునకు నిర్మాణానికి అన్ని అనుమతులు రెవెన్యూ సిబ్బంది మంజూరు చేసి ఉందని, ఈ బంకు నిర్మాణం రెవెన్యూ భూమి పరిధిలోనే నిర్మాణం చేయాల్సిందని తెలిపారు. అభివృద్ధి మండలి కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మేము దీనిని నిరసిస్తున్నామని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సరైన చర్యలు తీసుకుని రెవెన్యూ ప్రాంతంలో మరొక చోట ప్రజలకు ఇబ్బంది లేని ఎక్కడైన పెట్రోల్ బంకు నిర్మాణం చేసుకొనుటకు అభివృద్ధి కమిటీకి ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గ అభివృద్ధి మండలి సభ్యులు తోకల వెంకటేశ్వర్లు, పులిచెర్ల వెంకట సుబ్బారెడ్డి, అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, చింతరబోయిన నరేష్, సీహెచ్ గోపాల్, రేణమాల అయ్యన్న, డి.ఆదిలక్ష్మి, టి.కృష్ణారావు, జే.నరసింహ, యు.మాధవరావు, ఎం.శ్రీను, ఎస్కే ఖుద్దీస్, ఎస్డీ రబ్బాని, ఎస్కే రహంతుల్లా, బి.నాగరాజు, ఎస్కే మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# పక్కదారిపడుతున్న రేషన్ బియ్యం

### ఏడాదకి రూ.1.5కోట్లు దుర్వినియోగం

### చోద్యం చూస్తున్న రెవిన్యూ అధికారులు






**వలేటివారిపాలెం నవంబరు 21, ప్రభాతవార్త :** ప్రభుత్వంపటిష్టాత్మకంగానిర్వహిస్తున్నప్రజాపంపిణీ వ్యవస్థ పక్కదారి పడుతుంది.ప్రభుత్వం పేదల సంక్షేమము నిమిత్తం బియ్యం కేజీ1కి రూ.29.50లు చొప్పున కొనుగోలు చేసి కార్డు దారులకు ఉచితంగా అందచేస్తుంది.ఈ బియ్యంను కార్డుదారుల అవసరాన్ని ఆసరాగా తీసుకొన్న పలువురు అక్రమార్కులు తిరిగి వారి నుంచే కొనుగోలు చేసి,డీలర్లు,దళార్లు,మిల్లర్లు ద్వారా మూడంచల్లో రీసైక్లింగు,రీపాలిష్ చేసి తిరిగి బహిరంగ మార్కెట్‌లోకి ప్రవేశపెడుతున్నారు.తద్వారా మండ లానికి నెలకు సుమారు రూ.12.5లక్షలు చొప్పున ఏడాదికి రూ.1.50కోటి ప్రజల నెత్తిన శఠగోపం పెడుతున్నారు.అయినా ఉన్నతాధికారుల అశ్రద్ద, పర్యవేక్షణా ధికారుల నిర్లక్ష్యం,కార్డుదారులు స్వార్ధంతో ప్రజా పంపిణీ వ్యవస్థ పక్కదారి పడుతుంటే పాలకులు సైతం మీనమేషాల లెక్కిస్తుండడంతో ప్రభుత్వాలకు చెడ్డపేరు వస్తుంది.ప్రభుత్వ ఆశయం నిర్వీర్యం అవుతుంది.

**వివరాల్లోకి వెళితే...**

ప్రభుత్వం పేదల సంక్షమము నిమిత్తం రూ.30లకు మేరకు మండలంలో 36 నివాస ప్రాంతాలు ఉన్నాయి.21 గ్రామపంచాయతీలు ఉన్నాయి. వీటి పరిధిలో 28 షాపులు ఉన్నుయి.వీటి పరిధిలో 12,826 బీపీఎల్ కార్డులు, 685 అంత్యోదయ కార్డులు వెరసి 13511 రేషన్ కార్డులు ఉన్నాయి.నవంబరు నెలలో 6కి వ్వింటాల్ పంచదార, 13క్వింటాల్ కందిపప్పు,దాదాపు 160టన్నులు బియ్యం మండలానికి కేటాయించారు. ఇదేవిధంగా ప్రతినెలా దాదాపు ఇదే విధంగా కేటాయించడం ఆనవాయితీ.వీటిని నిబందనల మేరకు కార్డుదారు లకు అందచేయాలి.అంటే ఒక కార్డుకి అరకేజి చక్కర,1కేజీ కందిపప్పు,రేషన్‌కార్డులో గల సభ్యులు ఒక్కొక్కరికి 5కేజీల చొప్పున బియ్యం అందచేయాలి. అరకేజి చక్కెరను రూ.17లకి, 1కేజీ కంది పప్పును రూ.34లకి బియ్యం మాత్రం ఉచితంగానూ అందచేయాలి.ఈ మేరకు ఎండీయూ ద్వారా కార్డుదారుల వద్దకే వెళ్లి డివైజ్‌లో లబ్దిదారుల థంబ్‌ను తీసుకొని సరుకులు ఇవ్వాలి. సరుకులతో పాటు రశీదు ఇవ్వాలి.ఈ విదంగా ప్రతినెలా 1వ తేదీ నుంచి 15వతేదీ లోపు కార్డుదారులుకు సరుకులు బట్వాడా చేయాలి.ఈ కార్యక్రమ నిర్వహణ తీరుతెన్నులను వీఆరోవో,డీటీ,ఆర్,ఐ, తహసిల్దార్‌లు పర్యవేక్షించాలి.లబ్దిదారుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం పకడ్బందీగా ఈ ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రవేశపెట్టి అమలుచేయమని ఆదేశాలు ఇచ్చింది.

**లోపభూయిష్టంగా పర య్యవేక్షణ అయితే** ఈ పథకం పనితీరులోపభూయిష్టంగా ఉంది.పలువురు అదికారులు పలు ప్రలోభాలకు లోనవుతుండడంతో ఈ పథకం పక్కదారి పడుతుంది.ఈ సరుకు చౌకడిపోకి రావాలంటే తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది నుంచి సరుకు విడుదల చేసే కార్యాలయ సిబ్బంది వరకు నెలకు ఒక్కొక్క డీలరుకు సుమారు రూ.2వేల నుంచి 3వేల వరకు చెల్లిస్తున్నారు.దీంతో సిబ్బంది పర్యవేక్షణాధికారులు చులకన అవుతున్నారు. అజమాయిషీ లోపభూయిష్టంగా ఉంది.ఇటీవల కాలంలో తహసిల్దార్ స్దాయి అధికారి ఏ డీలరు పనితీరును పర్యవేక్షించిన దాఖలాలు లేవు.

**ఏడాదికి రూ.1.5కోటి దుర్వినియోగం:** ఇకపోతే బియ్యం ఉచితంగా అందించాల్సి ఉండగా కార్డుదారుల నుంచి డీలర్లే కేజీ 1కి రూ.11లు చొప్పున కొనుగోలు చేసి దళారులకు కేజీ 16ల చొప్పున అమ్ముకుంటున్నారు. కేజీకి రూ.5లు లాభం గడిస్తున్నారు. అదేవిదంగా దళారులు రూ.16లకి కొనుగోలు చేసిన కేజీ బియ్యంను రూ.25లకు మిల్లర్లుకు అమ్ముకుని రూ.7లు లాభం పొందుతున్నారు.మిల్లర్లు వీటిని రీపాలిష్ చేసి కేజీ1కి రూ.50ల చొప్పున అమ్ముకుంటూ కేజీకి రూ.25లు లాభంతో తిరిగి బహిరంగ మార్కెట్‌లో విక్రయిస్తున్నారు.మండలంలో సుమారు 160టన్నుల బియ్యం సరఫరా అవుతుండగా ఇందులో కార్డుదారుల నుంచి సుమారు 50వేల కేజీలు దాకా తిరిగి డీలర్లుకు చేరుతున్నాయి.ఈ చేతుల మారడం వలన డీలర్లుకి 1కేజీకి రూ.5చొప్పున రూ.2.5లక్షలు,దళారులకు సుమారు రూ.3.5లక్షలు, మిల్లర్లు రూ.12.5లక్షలు చొప్పున చేతులు మారుతుంది.ఈ విధంగా ప్రతినెలా రూ.12.5లక్షల చొప్పున ఏడాదికి రూ.1.5కోట్లు దాకా ప్రజలనెత్తిన పడుతుండడం గమనార్హం. అదేవిదంగా కందుకూరు నియోజకవర్గంలోని 5 మండలాల్లో ఏడాదికి రూ.18కోట్లు మేర ప్రజలకు శఠగోపం పెడుతున్నా సంబందిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం పలు విమర్శలకు

## బాల్యవివాహాల నివారణపై అవగాహనా సదస్సు



**ఆత్మకూరు,నవంబర్21ప్రభాతవార్త:** ఆత్మకూరులోని ఎల్ఆర్‌పల్లి-2 అంగ న్‌వాడీ కేంద్రంలో కార్యకర్త ఆర్. సుప్రజ ఆధ్వర్యంలో గురువారం కిషో రవి కాసంలో భాగంగా బాల్యవివాహాల నివారణపై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈకార్యక్రమానికి ము ఖ్యఅతిథిగా స్థానిక ఐసిడిఎస్ సిడిపిఒ పి.సునీలత హాజరయ్యారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18సంవత్సరాల వరకు బాలికలకు వివాహాలు చేయరాదని అలా చేయడం వలన మానసికంగా శారీరకంగా ఎన్నో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని , కావున తల్లిదండ్రులు బాల్యవివాహాల వలన కలిగే నష్టాలను తెలుసుకొని తమ పిల్లలకు 18సంవత్సరాలు పూర్తయ్యేవరకు వివాహాలు చేయరాదని తెలిపారు. ఎవరైనా అలా చేస్తున్నారని తెలిస్తే తమకు సమాచారం అందించాలన్నారు. కిషోర వికాసంలో భాగంగా తల్లిదండ్రులకు బాలికల విద్యను పెంపొందించాలని, బాలికల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలని, అక్రమ రవాణాకు గురికాకుండా వారికి అవగాహన కల్పించాలన్నారు. బాలికలు తమ సొంతకాళ్ళపై నిలబడేలా వారికి విద్యపై మక్కువ పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎన్.కేశవ నారాయణమ్మ, గర్భవతులు, బాలింతలు, తల్లులు, చిన్నారులు, కిషోరబాలికలు , హెల్పర్ వెంగమ్మ తదితరులు పాల్గొన్నారు. ఎస్టీకాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహనా సదస్సు ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాళెం ఎస్టీకాలనీలో గురువారం అంగన్‌వాడీ కార్యకర్త ఎం.మస్తానమ్మ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నివారణా అవగాహనా సదస్సు -చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఐసిడిఎస్ సిడిపిఒ పి.సునీలత , ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌లు ఎన్.కె.నారాయణమ్మ, ఎన్.నాగేశ్వరమ్మలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యవివాహాల వలన కలిగే అనర్థాలను గురించి తల్లులకు వివరించారు. తమ పిల్లలు శారీరకంగా, మానసికంగా , ఆరోగ్యపరంగా,విద్యాపరంగా అభివృద్ధిచెందిన తర్వాతే వివాహాలు చేయాలన్నారు. అలా కాక చిన్నవయసులో వివాహాలు చేస్తే చట్టపరమైన చర్యలకు బాధ్యులవుతారన్నారు. కావున తల్లిదండ్రు లు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని బాల్యవివాహాల వలన కలిగే నష్టాల గురించి తెలు సుకొని 18 సంవత్సరాలు పూర్తయిన తర్వాత వివాహాలు చేయాలనివారుకోరారు.ఎఎన్ఎంరాజేశ్వరి, గర్భవతులు, బాలింతలు, తల్లులు, చిన్నారులు, హెల్పరు తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి అమ్మకాలు... ఆకతాయిల ఆగడాలు.. గాంధీనగర్ రోడ్డులో ఇదీ పరిస్థితి




**నెల్లూరు క్రైమ్, నవంబర్ 16 ప్రభాతవార్త :** ఓవైపు మద్యం దుకాణం.. మరోవైపు అర్ధరాత్రి వరకు అమ్మకాలు జరిపే బిర్యానీ హోటళ్లతో వేదాయపాలెం సమీపంలోని గాంధీ నగర్ రోడ్డు ఆకతాయిల ఆగడాలకు నిలయంగా మారిపోయింది. వేదయపాలెం నుండి పొదలకూరు రోడ్డు వైపు వెళ్లేందుకు ఈ గాంధీ నగర్ రోడ్డు ప్రధాన మార్గంగా ఉంది. ఈ మార్గంలో నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి విగ్రహ కూడలికి సమీపంలో ఇటీవల ఒక ప్రైవేట్ మద్యం దుకాణం ఏర్పాటు అయింది. గతంలోనూ అదే స్థానంలో ప్రభుత్వ మద్యం దుకాణం ఉండేది. అప్పటినుంచి ఇక్కడ మద్యం దుకాణం ఏర్పాటుపై గాంధీ నగర్ వాసులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇప్పటి ప్రభుత్వం వినిపించుకోవడం లేదని ఇక్కడి ప్రాంతవాసులు వాపోతున్నారు. దీనికి తోడు ఇక్కడ సమీపంలో ఉన్న బిర్యానీ హోటళ్లలో తినేందుకు వచ్చే వారితో ఈ ప్రాంతమంతా తీవ్ర రద్దీతో ఉంటుంది. రోడ్డుపైనే వాహనాలు నిలిపి హోటళ్లకు వెళ్తున్న వారి వల్ల ఇక్కడ ట్రాఫిక్‌కు అంతరాయం కూడా ఏర్పడుతూ ఉంటుంది. ఇటువంటి చోట అర్ధరాత్రి కూడా హోటళ్లలో అమ్మకాలు సాగుతుండడంతో ఈ ప్రాంతంలో ఆకతాయిల ఆగడాలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. ఎందుకనో స్థానిక పోలీసులు ఈ ప్రాంతం వైపు గస్తీ కూడా పెద్దగా పెట్టరని స్థానికులే ఆరోపిస్తున్నారు. అర్ధరాత్రి ఇక్కడి ఓ ప్రముఖ బిర్యానీ హోటల్లో అమ్మకాలు జరుగుతుండడం సర్వసాధారణం. అర్ధరాత్రి రెండు గంటల వరకు కూడా ఇక్కడ బిర్యానీ అమ్మకాలు జరుగుతుండడం విశేషం. దీంతో ఇక్కడ బిర్యాని దొరుకుతుందని నగరంలో అందరికీ తెలిసిన విషయం కావడంతో నగరంలోని ఇతర ప్రాంతాల వారు కూడా అర్ధరాత్రి ఇక్కడికి వస్తుంటారు. ఈ సమయంలో ఇక్కడ పలు సందర్భాల్లో ఘర్షణలు కూడా జరిగి ఉన్నాయి. కొద్ది నెలల కిందట ఇక్కడ ఏర్పడిన రద్దీ కారణంగా రెండు వాహనాల యజమానులకు మధ్య ఘర్షణ ఏర్పడి ఒకరిపై ఒకరు దాడి చేసుకుని తీవ్ర గాయాల పాలైన సంఘటన కూడా చోటుచేసుకుంది. అయినప్పటికీ ఇక్కడి పరిస్థితిలో ఎటువంటి మార్పు లేదు. వేదాయపాలెం పరిధిలోని అన్ని రెస్టారెంట్లను 11 గంటలకల్లా మూయించి వేసే పోలీసులు ఈ బిర్యానీ హోటల్ పై ఎందుకంత ప్రత్యేక శ్రద్ధతో నిరాటంకంగా అమ్మకాలకు అనుమతి ఇస్తున్నారో అర్థం కావడం లేదు. రాత్రి పొద్దుపోయి ఉద్యోగాల నుండి వ్యాపారాలు ముగించుకుని ఈ దారి వెంబడి వెళ్లేవారు. ఈ ప్రాంతం దాటే వరకు భయపడే పరిస్థితి నెలకొంది. మద్యం దుకాణం ఎదుట గోడలపై, పక్కనున్న కూల్ డ్రింక్ దుకాణాల్లోనూ మద్యం తాగుతూ కొందరు యువత అల్లర్లకు దిగుతున్నారు. ఇకనైనా పోలీస్ శాఖ ఈ ప్రాంతంలో జరుగుతున్న అర్ధరాత్రి అమ్మకాలపై దృష్టి పెట్టి శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ



**కలువాయి నవంబర్ 21 ప్రభాతవార్త :** వ్యవసాయంపై రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని కృషి విజ్ఞాన కేంద్రం, పెరియవరం, వెంకటగిరి శాస్త్రవేత్తలు కలువాయి ఉద్యానవన అధికారి సహకారంతో గురువారం మండలంలోని తోపుగుంట, పర్లకొండ, గ్రామాల రైతులతో నిర్వహించారు. కె.వి.కె సీనియర్ శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ డి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతు నిమ్మ, మామిడి, బొప్పాయి పంటలలో రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడకాన్ని తగ్గించుకొని జీవన ఎరువులు సేంద్రియ ఎరువు వాడకాన్ని పెంచుకోవాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యత నిమ్మ, మామిడి తోటల్లో పాటించవలసిన వ్యవసాయ పద్ధతుల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయంలో సస్యరక్షణ కొరకు వేప, ఆధారిత కషాయాలు, జిగురు, అట్టల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో కె.వి.కె ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ తిరుపాలు, మండల ఉద్యానవన అధికారి యు.లక్ష్మీ, సాయిమిదుల, పొదలకూరు ఉద్యాన అధికారి ఇ ఆనంద్, తోపుగుంట విఏఏ ఎస్ శ్రీనివాసులు, ఎస్.నరేష్ రైతులు పాల్గొన్నారు.

## కావలి టూటౌన్ సిఐని మర్యాదపూర్వకంగా కలిసిని టియన్‌యస్‌యఫ్ నాయకులు



**కావలిరూరల్, నవంబర్21 ప్రభాతవార్త :** కావలిపట్టణ టూటౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ గిరిబాబును గురువారం టియన్‌యస్‌యఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి దార్ల శివకుమార్, టియన్ యస్‌యఫ్ పార్లమెంట్ సెక్రటరిలు బచ్చు కిషోర్, కన్యంపాటి మనోజ్‌కుమార్, పట్టణ టియన్‌యస్‌యఫ్ నాయకులు సాయితేజరెడ్డి, కావలి పట్టణ 16వవార్డు టిడిపి ప్రధానకార్యదర్శి మొగిలి విజయ్, కావలి పట్టణ 39వవార్డు టిడిపి నాయకులు రాజేష్ మరియు టియన్‌యస్‌యఫ్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాలతో ఘనగా సత్కరించడం జరిగింది. అనంతరం పలువిషయాలను చర్చించుకోవడం జరిగింది.

## మత్స్యకారులకు వెంటనే ఎస్టిజాబితాలో చేర్చాలి



**కావలిరూరల్, నవంబర్21 ప్రభాతవార్త :** ప్రపంచ మత్స్యకారదినోత్సవమును ప్రభుత్వ పటిష్టంగా నిర్వహించి మత్స్యకారులను ఎస్టిజాబితాలో చేర్చాలని మత్స్యకార సంక్షేమనాయకులు సామాజికకార్యకర్త ఐ.సాయిప్రసాద్ తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రాణాలనుసైతం లెక్కచేయకుండా మత్స్యసంపదను కాపాడి ఆర్థికవనరులను చేకూరుస్తున్న మత్స్యకారులకు వెంటనే ఎస్టిజాబితాలోకి చేర్పించాలని మత్స్యకారదినోత్సవం సందర్భంగా గురువారం తెలియచేశారు. అకస్మాత్తుగా వచ్చే తుఫాన్లు, పెద్దపెద్దగాలివానలకు ప్రభుత్వంవారు నిర్మించిన పునరావాసకేంద్రాలు శిథిలావస్థలో ఉన్నాయని వాటిని వెంటనే ఆధునీకరణచేసి మత్స్యకారులకు, తీరప్రాంతప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి వారికి రక్షణ ఏర్పాట్లు చేయాలని తెలియచేశారు. సముద్రంలో మురికినీరు, వ్యర్థపదార్థాలు రాకుండా జాగ్రత్తలు తీసుకుని మత్స్యసంపదను పెంచుకుంటే ఆర్థికవ్యవస్థ మెరుగుపడుతుందని తెలియచేశారు. పలు కాలుష్యాలవల్ల సముద్రం దగ్గరలో ఉన్న చేపలు చనిపోయి మత్స్యసంపద కరువౌతుందని దీనివల్ల మత్స్యకారులకు చేపలు దొరకక వేటకోసమని ఎన్నో వేలకిలోమీటర్లు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అటు మంగుళూరు, ఒరిస్సా, తమిళనాడు వెళుతున్నారని తెలియచేశారు. మత్స్యకారులకు రాయితీద్వారా డీజిల్, మరపడవలు, ఇంజిన్‌బోట్లు, మౌలికసదుపాయాలు కల్పించి మత్స్యసంపదను పెంచి ఆర్థికవ్యవస్థను మెరుగుపరచాలని తెలియచేశారు.

## శ్రీవారి పాదాలచెంత దేవుడుఫోటోలు దగ్ధంపై డిఎస్పి విచారణ



**బిట్రగుంట, నవంబర్21 ప్రభాతవార్త :** బోగోలుమండలం విశ్వనాథరావుపేట పంచాయితి కొత్తూరునుండి తాళ్లూరురోడ్డుకు వెళ్లే మార్గంలో శ్రీ ప్రసన్నవెంకటేశ్వరస్వామి పాదాలచెంత బుధవారం దేవుడుఫోటోలు దగ్ధంచేయడానికి గల కారణాలు విశ్లేషించేందుకు గురువారం కావలి డిఎస్పి శ్రీధర్ పరిశీలించారు. దేవుడుపాదాలచెంత జరిగిన ఈ ఘోరఅపచారాన్ని స్థానికులు బిట్రగుంట పోలీసులకు ఫిర్యాదుచేయడంతో ఫిర్యాదు అందుకున్న బిట్రగుంట ఎస్ఐ బోజ్యా వివరాలను ప్రాథమిక సమాచారం ఉన్నతాధికారులకు తెలియపరచారు. దీంతో డిఎస్పి శ్రీధర్ సంఘటనాస్థలానికి వచ్చి జరిగిన ఈ సంఘటనను పరిశీలించారు. ఆయన వెంట కావలి రూరల్ సిఐ పాపారావు, బిట్రగుంట ఎస్ఐ బోజ్యా ఉన్నారు.

## గిరిజనుల మధ్య ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు తటవర్తి జన్మదినవేడుకలు




**కావలి, నవంబర్21 ప్రభాతవార్త :** కావలి మండల ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడు తటవర్తి రమేష్ జన్మదినవేడుకలు గురువారం కావలి బుడమగుంట గిరిజనకాలనీలో జరిగాయి. గిరిజన కాలనీలోని 125 కుటుంబాలకు బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణీచేశారు. కావలి ఏరియావైద్యశాలలోని రోగులు 150మందికి భోజనంప్యాకెట్లు అందచేశారు. బోగోలుమండలం ముంగమూరు ఎయిడ్స్ ఆదరణకేంద్రంలోని రోగులమధ్య కేక్‌కట్‌చేశారు. జన్మదినవేడుకలు జరిపారు. 50మందికి బిర్యానిప్యాకెట్లు, డ్రైఫ్రూట్స్ అందచేశారు. అలాగే నెల్లూరులోని అనాథాశ్రమంలోని విద్యార్థులకు భోజనాలు ఏర్పాటుచేశారు. పట్టణంలోని పలురంగాలకు చెందినవారు తటవర్తిని దుశ్శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరక్టర్ తటవర్తివాసు, ఆర్యవైశ్యసంఘం ట్రెజరర్ ఒరుగంటి రామకృష్ణ, ఆర్యవైశ్యసంఘం నేతలు ఒరుగంటి సురేష్, గంగిశెట్టి నందకిషోర్, చెన్నా కొండలరావు, గాదంశెట్టి వంశి, మునగనూరి తిరుపాలు, బలసా ప్రసాద్, గుర్రం సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలి....ఎస్సై సయ్యద్ లతీఫున్నీషా



**జలదంకి, నవంబర్ 20, ప్రభాతవార్త :** చిన్ననాట నుండే విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని జలదంకి ఎస్సై సయ్యద్ లతీఫున్నీషా అన్నారు. గురువారం 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల, ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను ఎస్సై సయ్యద్ లతీఫున్నీషా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై లతీఫున్నిషా మాట్లాడుతూ గ్రంథాలయా పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, ప్రతి రోజు పుస్తక పఠనం ద్వారా ఎన్నోన్నో కొత్త కొత్త విషయాలను తెలుసుకోవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ నిత్య విద్యార్థే అని ఎప్పటికప్పుడు నూతన సమాచారంపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమములో మాలకొండయ్య, గ్రంథాలయ అధికారిణి విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి హాకీ పోటీలకు నెల్లూరు బాలిక



**నెల్లూరు క్రైమ్, నవంబర్ 21, ప్రభాతవార్త :** స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్ 19 బాలికల హాకీ పోటీలకు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు ప్రకటించిన రాష్ట్ర జట్టులో నెల్లూరుకు చెందిన మల్లెం దిలీప్, రాధికల కుమార్తె ఐనమల్లెం భాస్విక ఎంపికయ్యారు. ఈనెల 17, 18 తేదీలలో కాకినాడలో జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్ 19 బాలికల హాకీ పోటీల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన భాస్విక అక్కడ ప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయి జట్టుకి ఎంపికయ్యారు. స్థానిక దర్గామిట్ట ప్రగతి మహా విద్యాలయంలో 9వ తరగతి చదువుతున్న భాస్విక గత ఏడాది కూడా మదనపల్లిలో జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్ 14 రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించారు. పాఠశాల పి ఈ టి రూస్సీ ప్రోత్సాహంతో పాటు హాకీ కోచ్ చందు శిక్షణలో తాను రాణించగలిగానని భాస్విక తెలిపారు.

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**ఉలవపాడు, నవంబర్ 21, ప్రభాతవార్త :** మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నేడు ఉదయం 10గంటల 30 నిమిషాలకు స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు వాయల మస్తానమ్మ అధ్యక్షతన జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి ఎన్.విజయ తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు తప్పకుండా హాజరు కావాల్సిందిగా ఆమె తెలిపారు.

## 24న జిల్లా దేవాంగ సంక్షేమ సంఘంచే కార్తీక వన భోజన మహోత్సవం



**పొదలకూరు, నవంబర్ 21, ప్రభాతవార్త :** ఈ నెల 24వ తేది ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వేదగిరి లక్ష్మీనరసింహ దేవస్థానం ప్రాంగణం నరసింహకొండ నందు కార్తీక వన భోజన మహోత్సవం నిరహి స్తున్నట్లు ప్రధాన కార్యదర్శి పముజుల శంకరయ్య పిలుపునిచ్చారు. మాట్లాడుతూ ఈ వేడుకల్లో దేవాంగ మహిళలకు, పిల్లలకు ఆటలు, పాటలు పోటీలు, అంతాక్షరి, నృత్య పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహోత్సవానికి పొదలకూరు, వీవర్స్ కాలనీ, తోడేరు గ్రామ దేవంగ కుటుంబ సభ్యులు, బయట ప్రాంతాల్లో ఉద్యోగ నిమిత్తం, విద్యను అభ్యసిస్తున్న పిల్లలను కూడా తీసుకురావాలని ఆయన తెలిపారు.

## వెదజల్లకం పొలం పరిశీలన




**కొడవలూరు, (విడవలూరు), నవంబర్ 21, ప్రభాతవార్త :** మండలంలోని రామన్నపాలెం గ్రామంలో వరి బ్రాడ్ కాస్టింగ్ వెదజల్లకాల పద్ధతిలో సాగు చేసిన పొలాలను ఆత్మ డిడిఏ శివ నారాయణ గురువారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రైతులు వెదజల్లిన వరిలో ప్రి ఎమ ర్జెన్సీ కింద పైరజో సెల్ఫ్ యు రాన్ ఈ థైల్ 70 వెడ్జ్ మందును విత్తనం చల్లిన ఏడు రోజులలోపు 8 నుంచి 12 గ్రాములు ఒక ఎకరానికి వాడుకోవాలన్నారు . అదేవిధంగా వెదజల్లడం పద్ధతి ద్వారా రైతులకు సాగు ఖర్చు తగ్గుతుంది అధిక దిగుబడులు పొందవచ్చు అన్నారు. అనంతరం మండల వ్యవసాయ అధికారిని శ్రీలక్ష్మి మాట్లాడుతూ రైతులు క్రమ పద్ధతిలో వరి పంటలు సాగు చేసుకోవాలి ఆకుపై వచ్చే వ్యాధులను ముందుగా గుర్తించి తగిన మందులను వాడి నివారించాలన్నారు. అలాగే వరి నాటే ముందు దుక్కిలో ఎరువులు వాడాలిని సలహాలు ఇచ్చారు. బ్రాడ్ క్రాసింగ్ వెదజల్ల కాలు పొలాలను పరిశీలించారు. రామన్నపాలెం గ్రామంలో జిపిపీ పొలం బడికి ఎంపికైనటువంటి సిహెచ్ రవీంద్ర అనే రైతుకు ఆత్మ ప్రదర్శణా క్షేత్రం క్రింద కలుపుమందును అందజేశారు. విఏఆర్. నిహారిక, ఏటీఎం ఏ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఎరువుల యాజమాన్యం-సమగ్ర సంరక్షణపై అవగాహన



**అనుమసముద్రంపేట, నవంబర్21ప్రభాతవార్త:** ఏఎస్‌పేట మండలంలోని గుడిపాడు, పెద్దబ్బీపురం గ్రామాల రైతు సేవా కేంద్రాల్లో గురువారం మండల వ్యవసాయాధికారిణి టి. రజని ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వరిసాగులో ఎరువుల యాజ మాన్యం, సమగ్ర సంరక్షణ పద్ధతులు, సేంద్రీయ జీవన ఎరువుల ఉపయోగం, కాలిబాటల ఆవశ్యకతను , కలుపు యాజమాన్యం, పోషకాలు తదితర అంశాల గురించి తెలిపారు. రైతులకు ప్రస్తుత సీజన్ పట్ల పలు సలహాలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో పెద్దబ్బీపురం సర్పంచ్ ఎ.మాధవరెడ్డి, ఎఇఒ చిరంజీవి, విఎఎలు ప్రసాద్, మంజుల , వ్యవసాయ సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.

## బెల్ట్‌షాపులు నిర్వహిస్తే కఠినచర్యలు - సిఐ



**ఆత్మకూరు, నవంబర్21ప్రభాతవార్త:** ఆత్మకూరు పోలీస్ సర్కిల్ పరిధిలో ఎవరైనా మద్యం బెల్ట్‌షాపులు నిర్వహిస్తే కఠినచర్యలు తప్పవని సిఐ గంగాధర్ పేర్కొన్నారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బెల్ట్‌షాపుల నిర్మూలనకు ఆదేశాలు ఇవ్వడంతో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా బెల్ట్‌షాపులు నిర్వహిస్తే వారిపై తీవ్రమైన చర్యలుంటాయన్నారు. ఆత్మకూరు సర్కిల్ పరిధిలో బెల్ట్‌షాపుల నిర్మూలనకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. పూర్తిస్థాయిలో బెల్ట్‌షాపుల నిర్మూలనకు త్వరలో ఎక్సైజ్ శాఖ, పోలీస్ శాఖ జాయింట్ ఆపరేషన్ నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ జిలానీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**అనుమసముద్రంపేట, నవంబర్21ప్రభాతవార్త:** ఏఎస్‌పేట గ్రంథాలయం ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా ఎపి మోడల్ హైస్కూల్ అండ్ కాలేజ్ నందు ఇన్‌చార్జ్ ప్రిన్స్‌పాల్ హుస్సేన్ పీరా ఆధ్వర్యంలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలను గురు వారం నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అంద జేశారు. ఈసందర్భంగా లైబ్రేరియన్ ఒ.రాజు మాటాడుతూ ప్రతి ఒక్కరూ లైబ్రరీ లో సభ్యులుగా చేరి అక్కడున్న పుస్తకాలను , నీతి కథలు, జనరల్ నాలెడ్జ , జీవిత చరిత్రలు తదితర పుస్తకాలను చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోడంతోపాటు ఉన్నత వ్యక్తిత్వాన్ని కలిగి మంచి పౌరులుగా ఎదగాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, నాణాల సేకరణ కర్త , ఎండి వాయిస్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్లొమో కోర్సులకు ఆహ్వానం

**నెల్లూరు, నవంబర్ 21, ప్రభాతవార్త-వైద్యం :** దర్గా మిట్టలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో డిప్లొమో కోర్సులు చేసేందుకు తొలిసారిగా ప్రభుత్వం సీట్లను మంజూరు చేసిందని ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.వీరవెంకట నాగరాజ మన్నార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగి ఇంటర్మీడియట్ చదివిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అయితే బైపీసీ గ్రూపు విద్యార్థులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆ తర్వాత ఎంపీసీ విద్యార్థులకు అప్పటికి సీట్లు మిగిలితే ఇతర గ్రూపుల వారిని పరిశీలించడం జరుగుతుందన్నారు. డిప్లొమా ల్యాబ్ టెక్నీషియన్, అనస్థీషియన్ టెక్నీషియన్, ఆప్తాల్మిక్ టెక్నీషియన్, అప్టోమెట్రి టెక్నీషియన్, మెడికల్ ఇమేజింగ్ టెక్నీషియన్ తదితర వాటికి సంబంధించి 95 సీట్లు ఉన్నాయన్నారు. మెరిట్ ప్రాతిపదికన భర్తీ చేస్తామన్నారు. దరఖాస్తులను డిసెంబర్ 2వ తేదీ లోపు ఉదయం 10గంటల నుంచి సాయంకాలం 5 గంటల లోపు కళాశాల పనిదినాలలో అందజేయాలని కోరారు. దరఖాస్తు రుసుము వంద రూపాయలు చెల్లించాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను నేరుగా మెడికల్ కళాశాలలో గాని, రిజిస్టర్ పోస్టు ద్వారా గాని, ఏసీఎస్ఆర్ఎం ఎక్సర్ ఎట్‌ది రేట్ ఆఫ్ ఎయిర్ కామ్‌కు మెయిల్ ద్వారా గాని పంపాలని సూచించారు. పూర్తి వివరాల కోసం ఎస్పీఎస్ నెల్లూరు జీవో ఇన్ నోటీసు రిక్రూట్‌మెంట్ అనే వెబ్‌సైట్లో చూసుకోవాలన్నారు.

## అభివృద్ధి పనుల పరిశీలన



**వింజమూరు, నవంబర్21ప్రభాతవార్త:** వింజమూరు మండలం బుక్కాపురం సచివా లయ పరిధిలోని బుక్కాపురం, ఎ.కిస్తీ పురం, చింతలపాళెం గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎంపిడిఒ శ్రీనివాసులురెడ్డి గురు వారం పరిశీలించారు. ముందుగా బుక్కాపు రంలోని సచివాలయాన్ని సందర్శించి రికార్డు లను పరిశీలించారు. సమయపాలన పాటించి ప్రజలకు పారదర్శకతతో కూడిన సేవలను అందించాలన్నారు. హౌస్‌హోల్డ్ జియోటాకింగ్ మ్యాపింంగ్‌ను పరిశీలించారు. సిసిరోడ్లు, గోకులం షెడ్ నిర్మాణ పనులను పరిశీలించి మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. అనంతరం సచివాలయం ఎన్‌టిఆర్ హౌసింగ్ పై సమీక్ష , ఉపాదిహామీ పనులపైసమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రస్తుతం జరుగుతున్న పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించాలని, సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. గోకులం షెడ్‌లను త్వరితగతిన పూర్తిచేసేలా పశుపోషకులకు అవగాహన కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రసూల్, ఉపసర్పంచ్ రమణారెడ్డి, ఎంపిటిసి సభ్యురాలు, కార్యదర్శి విజయమ్మ , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత నైపుణ్యాభివృద్ధికి శిక్షణ

**వింజమూరు, నవంబర్21ప్రభాతవార్త:** ఉదయగిరి నియో జకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు నైపుణ్యాభి వృద్ధికి కంప్యూటర్, అకౌంటింగ్, మార్కెటింగ్, ప్లమ్మింగ్, ఎలక్ట్రికల్ వంటి వివిధ కోర్సుల్లో ఉచితంగా శిక్షణనిస్తారని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పిలుపునిచ్చారు. జాతీయ గ్రామీణ ఉపాదిహామీ పథకంలో వందరోజులు పనులు పూర్తిచేసి ఉన్న కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా శిక్షణనిస్తారన్నారు. 10వ తరగతి పాసై ఉండాలని, ఆపై ఐటిఐ తదితర కోర్సులను చేసి ఉండాలని, 18-45సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలన్నారు. శిక్షణలో స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్, అకౌంటింగ్ తదితర 31 కోర్సులకు 90రోజులు శిక్షణనిస్తారన్నారు. మహిళలకు నెల్లూరు , పురుషులకు కందుకూరు లో శిక్షణనిస్తారన్నారు. ఉచిత భోజన వసతి, 2జతల యూనిఫాం, రోజుకు 300రూపాయల వేతనం ఇస్తారన్నారు. శిక్షణ పూర్తిచేసుకున్నవారికి సర్టిఫికేట్ అందిస్తారన్నారు. మరిన్ని వివరాలకు మండలంలోని గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్‌ను కానీ, స్థానిక టిడిపి కార్యాలయంలో కానీ సంప్రదించాలన్నారు. మరిన్ని వివరాలకు సహాయక కేంద్రం ఫోన్ నెంబర్లు 7989722341, 9701487419 సంప్రదించాలన్నారు.

## మహిళామార్ట్ నిర్వహణపై విచారణ



**వింజమూరు, నవంబర్21ప్రభాతవార్త:** వింజమూరులోని కరెంట్ ఆఫీస్ సెంటర్‌లో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన మహిళామార్ట్ నిర్వహణపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టామని డిపిఎం రాజు పేర్కొన్నారు. గురువారం వింజమూరులోని స్థానిక వెలుగు కార్యాలయంలో మార్ట్‌కు సంబంధించిన ఆర్థిక లావాదేవీల వివరాల రికార్డులను పరిశీలించారు. పలువురు సిబ్బందిని విచారించారు. ఈ సందర్భంగా డిపిఎం రాజు మాట్లాడుతూ డిఆర్‌డిఎ పిడి ఆదేశాల మేరకు మార్ట్‌కు సంబంధించిన లెక్కలను పరిశీలించి నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామన్నారు. వింజమూరు సంఘమిత్ర నుంచి ఇద్దరు సభ్యులను ఎంపిక చేశామన్నారు. ఈకార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు పెంచడం ద్వారా వాతవరణంలో కాలుష్యాన్ని అరిక్టవచ్చు



**రాపూరు నవంబర్ 21 ప్రభాతవార్త :** మొక్కల్ని పెంచడం ద్వారా వాతావరణంలో కాలుష్యాన్ని అరికట్టవచ్చునని గోనుపల్లి ఎంపిపిఎస్ ప్రధానోపాధ్యాయురాలుపి .వాసంతి తెలిపారు. గురువారం మండల విద్యాశాఖాధికారి బి.శ్రీనివాసులు ఆదేశాల మేరకు విద్యార్దులచే పాఠశాల ఆవరణంలో ఆయన చెట్టు నాటిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు చెట్లను ప్రతి ఒక్కరు నాటి వాటిని సంరక్షించుకోవల్సిన అవసరం ఉందని అన్నారు. జన జీవనానికి చెట్లు ఎంతో అవసరమని ఆమె తెలిపారు. మనిషి జీవనానికి అవసరమైన ఆక్సిజన్ అందించ దంతోపాటు వాతావ రణంలోని కాలుష్యాన్ని చెట్లు దూరం చేస్తాయని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయురాలు పి.విజయలక్ష్మి విద్యార్దిని, విద్యార్దులున్నారు.

## రెండో దశ ఇంటర్‌కాలేజీ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో బహుమతులు గెలుపొందిన వ్యవసాయ విద్యార్థులు



**ఉదయగిరి, నవంబర్ 21, ప్రభాతవార్త :** మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశా ఉదయగిరిలో రెండో సంవత్సరం, మూడో సంవత్సరం మొదటి సెమిస్టర్ చదువుతున్న వ్యవసాయ విద్యార్థులు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అగ్రికల్చర్ కాలేజీ బాపట్ల నందు రెండో దశ ఇంటర్ కాలేజీ స్పోర్ట్స్ గేమ్స్ కల్చరల్ అండ్, లిటరరీ మీట్ 2024-25 సంవత్సరానికి జరిగిన పోటీల్లో మొత్తం యూనివర్సిటీలో 18 టీమ్‌లు పాల్గొనగా బాల్ బ్యాట్మింటన్‌లో చాంద్ బి, హరిప్రియ, పూర్ణిమ, యశశ్రీ, వెంకట నాగలక్ష్మీ, భూమిక మొదటి బహుమతి పొందగా గ్రూప్ సాంగ్‌లో సింగింగ్ చైతన్య సత్య సమీరా, నాగజ్యోతి, జీవన రెండో బహుమతి గెలుపొందగా ఎస్సే రైటింగ్ తెలుగు లో నందిని, పోస్టర్ మేకింగ్‌లో నాగజ్యోతి, చెస్‌లో పల్లవి ఇంటర్ యూనివర్సిటీలో స్థానం సంపాదించింది. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ డాక్టర్ జి.కృష్ణారెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది, డాక్టర్ గోపికృష్ణ, డాక్టర్ సునీత, జాతీయ సేవా పథకం అధికారి డాక్టర్ జి.రమేష్, ఫిజికల్ డైరక్టర్ రమణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కమల ప్రియ, డాక్టర్ శోభ, డాక్టర్ క్రాంతి, డాక్టర్ అశోక్, డాక్టర్ హరీష్, డాక్టర్ సూర్య, డాక్టర్ భార్గవి, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపీ నేత సురేష్‌కు సన్మానం




**ఉదయగిరి, నవంబర్ 21, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా బీజేపీ సీనియర్ నాయకు డు, బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షుడు శ్రీ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గ బీజేపీ నాయకులు మూడమాల రమేష్‌రెడ్డి శాలువా, పూలమాలతో సత్కరించారు. ఆయన మాట్లాడుతూ చిన్నప్పటి నుండి దేశభా వాలు నింపుకొని దేశం కోసం ధర్మం కోసం అనే నినాదంతో సురేష్‌రెడ్డి ముందుకు సాగారన్నారు.

## మాసాయపేట చెన్నకేశవస్వామి గుడిలో చోరీ



**ఉదయగిరి, నవంబర్ 21, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలం మాసాయిపేటలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో రెండు రోజుల క్రితం చోరీ జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామస్తుల కథనం మేరకు దుండగులు ఆలయంలోని తాళాలు పగలగొట్టి రాగి దీపారాధనలు, వెండి గొడుగు, హుండీ పగలగొట్టి నగదు ఎత్తుకెళ్లారు. చోరీ విషయమై ఎలాంటి పిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

## దివంగత దొడ్ల నరసింహారెడ్డికి ఘన నివాళులు



**బుచ్చి నవంబర్ 21 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని దివంగత దొడ్ల నరసింహారెడ్డికి ఆయన కుమారుడు టిడిపినాయకులు దొడ్ల కోదండరామిరెడ్డి కోడలు మాజీ ఎంపిపి దొడ్ల విజయలక్ష్మీ ,నరసింహారెడ్డి కుమార్తెలు, మనవరాళ్ళు ,మ నవళ్ళు ఘన నివాళులర్పించారు.వీరితోపాటు డాక్టర్ మోహన్‌బాబు,డాక్టర్ హే మలత, తెలుగుదేశం జిల్లా రైతు అధ్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎం.వి శేషయ్య ఘనంగా నివాళులర్పించారు.జిల్లా బిసి నాయ కులు బత్తల హరికృష్ణ, బండ్ల కొండయ్య,సాయి, పలువురు టిడిపినాయ కు లు,ప్రముఖులు నరసింహారెడ్డికి ఘనంగా నివాళులర్పించారు.

## అన్నం సుగుణమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన డాక్టర్ నాయుడు



**కావలిరూరల్, నవంబర్21 ప్రభాతవార్త** కామ్రేడ్ స్వర్గీయ అన్నం సుబ్బారావు సతీమణి నాటకరచయిత, దర్శకులు ఎవి.మల్లేశ్వరరావు తల్లి అన్నం సుగుణమ్మ పెద్దకర్మ సందర్భంగా గురువారం ప్రముఖ వైద్యులు మాజీ మున్సిపల్‌చైర్మన్ డాక్టర్ యన్.ప్రభాకర్‌నాయుడు ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఆమె కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతిని తెలియచేశారు.

## పట్టణం మొత్తం సిసికెమెరాల ఏర్పాటుకు సన్నాహాలు



**ఆత్మకూరు,నవంబర్21ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణ పరిధిలో నేర నిర్మూలన చర్యల్లో భాగంగా అవసరమైన చోట్ల సిసి కెమెరాలు ఏర్పాటు చేసేందుకు గురు వారం పట్టణంలోని పలు ప్రాంతాలను ఆత్మకూరు సిఐ గంగాధర్, స్థానిక ఎస్ఐ జిలానీలు పరిశీలించారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు ఆత్మకూరు డియస్పీ వేణుగోపాల్ సూచనలతో పట్టణం లో సిసి కెమెరాల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. గతంలో ఏ ర్పా టు చేసిన వాటిలో పనిచేయని సిసి కెమెరాలను మరమ్మత్తులు చేయించి మరి కొన్ని కొత్త సిసి కెమెరాలు ఏర్పాటు చేసి మొత్తం కెమెరాలు పనిచేసే వి ధంగా సిద్ధం చేస్తున్నా మన్నారు. పట్టణంలోకి వచ్చే వ్యక్తులు, పోయే వ్యక్తులు కనిపిం చేలా కెమెరాలను ఏర్పాటు చేస్తునా ్నమని, పట్టణం మొత్తం సిసి కెమె రాల నిఘా నీడలో ఉంటుందన్నారు. పట్టణంలో ఎటువంటి నేరం జరిగినా వాస్తవ పరిస్థితి తెలుసుకునేందుకు ఈ సిసి కెమెరాలు ఉపయోగపడ తాయ న్నారు. ప్రధాన వీధిలో సిసికెమెరాల ఏర్పాటుకు పట్టణ ఆర్యవైశ్య అసో సియేషన్ తరపున 50వేల రూపాయలు అందించారన్నారు. సిసి కెమెరాల టెక్నీషియన్ మన్సూ ర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బకాయిల వసూళ్లు వేగవంతం చేయండి



**నెల్లూరు, నవంబర్ 21, ప్రభాతవార్త-వైద్యం** విద్యుత్ బకాయిలు వసూళ్లను వేగవంతం చేయాలని అప్పుడే సంస్థ ఆర్థిక పురోగతిని సాధిస్తుందని ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్, ఇంటర్నేషనల్ ఆ డిట్ కోట రాజ శేఖర్ ధర్మజ్ఞాని తెలిపాడు. కోట రాజశేఖర్ ధర్మజ్ఞాని గురువారం నెల్లూరు రూరల్స్ డివిజన్ నందు పర్యటించి జిల్లా ఎస్ఈఓ సమావేశం అ య్యాడు. ఈ సందర్భంగా ఆయన బుజబుజ నెల్లూరులో డిస్కనెక్షన్ లిస్టు ను తనిఖీ చేశారు. జిల్లాలో డీసీ లిస్టు ఎక్కువగా ఉంటుందని, దానినితగ్గించాలని తెలిపారు. వినియోగదారులకు మెరుగైన 24 గంటల విద్యుత్ సరఫరా నెల రోజులు వారికి ఇచ్చి తరువాత వారిని డబ్బులు కట్టమంటే చాలా మంది ఇంకా కట్టకుండా ఉన్నారని తెలిపారు. మన సంస్థ విద్యుత్ పంపిణీ సంస్థలకు డబ్బు లు చెల్లిస్తేనే వారు కరెంటు ఇస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్క సర్వీసు బిల్లింగ్ ఐఆర్‌డీఏ స్కానింగ్ ద్వారా బిల్లింగ్ జరగాలని అలా బిల్లింగ్ జరిగితే ఖచ్చితమైన రీడింగ్‌తో బిల్లు ఇవ్వవచ్చని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ప్రతి ఒక్కరు విద్యుత్ మీటర్‌ను బయట బిగించుకోవాల్సిందిగా కోరారు. బిల్లింగ్ స్కానింగ్ చేసి మీకు బిల్లు ఇచ్చినచో ఖచ్చితమైన రీడింగ్ జరిగి మీరు కాల్చుకున్న యూ నిట్స్‌కే బిల్లు ఇవ్వడం జరుగుతుంది. కావున మీ ఇంటి లోల కానీ, షాపులో కాని మీటర్ ఉన్న యెడల మీటర్ రీడర్‌కు రీడింగ్ తీయడం కష్టంగా ఉంటుంది కావున మీకు ఖచ్చితమైన రీడింగ్ తీసి బిల్లు ఇవ్వలేదు. కావున ప్రతి ఒక్కరు మీటర్‌ను బయట బిగించుకోవాలని సూచించారు. వినియోగదారులను పదేపదే రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిప్పుకోవద్దని వారు ఏ పని మీద వచ్చారో ఆ పనిని వెంటనే చేసి పంపించాలనిఅధికారులకు సూచించారు. వినియోగదారుడు మన సంస్థకు మూలం( పిల్లర్) అని తెలిపారు. డీసిలిస్టు పక్కాగా చేయాలని లేనిచో చర్యలు తప్పవని తెలిపారు. సంస్థ పరిధిలో సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న విద్యుత్ బకాయిలను వసూళ్లు చేసేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. డీసీ లిస్టు గడువులోగా పూర్తి చేసి రెవెన్యూ కార్యాలయానికి పంపని యెడల వారికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఎస్ఈని ఆదేశించారు. వినియోగదారులు తమ విద్యుత్ బిల్లులను మీరే స్వయంగా రెవెన్యూ కార్యాలయంలో కాని, డిజిటల్ పేమెంట్ ద్వారా కాని చెల్లించాలని తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ టెక్నికల్ శేషాద్రి బాలచంద్ర, నెల్లూరు రూరల్స్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఏ.సోమశేఖర్‌రెడ్డి, నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎం.శ్రీధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ భాను నాయక్, అసిస్టెంట్ ఇంజనీర్ రాజబాబు, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ సుబ్బారావు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉన్నత శిఖరాలు



**ఉదయగిరి, నవంబర్ 21, ప్రభాతవార్త :** విద్యతోనే మనిషి ఉన్నత శిఖరాలకు చేరుతారని ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ అన్నారు. గురువారం ఉదయగిరి మండలం బిజ్జంపల్లి గ్రామంలోని హైస్కూల్ నందు నవంబర్ 11 మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థినీ,విద్యార్థులకు బహుమతులు ప్రధానోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితాన్ని ప్రతి ఒక్కరు చదవాలని ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అబుల్ కలాం ఆజాద్ మహాత్మాగాంధీ, జవహ ర్‌లాల్ నెహ్రూ లాంటి నేతలతో కలిసి స్వతంత్ర పోరాటంలో పా ల్గొన్నారు. స్వతంత్రం అనంతరం విద్యాశాఖ మంత్రిగా ఉంటూ దేశంలో విద్యను ప్రతి పౌరుడికి అందించేందుకు ఆయన కృషితో అని అన్నారు. చదువుకుంటున్న ప్రతి విద్యార్థి కూడా ఉన్నత శిఖరాలకు అధిరోహించినప్పుడే మౌలానా ఆశయాలను నెరవేర్చిన వారం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో అలిసెఫా హాస్టల్ నుండి చిన్న పిల్లల డాక్టర్ అఖిల్, డాక్టర్ హీన హైప, స్కూల్ హెడ్ మాస్టర్ నాయక్, భాషా, ఆవాస్ సీనియర్ నాయకులు ఎస్.ఎం భాష, ఆవాస్ కమిటీ మర్రిపాడు అధ్యక్షుడు సయ్యద్ రహంతుల్లా, ఆవాస్ ఉదయగిరి కమిటీ సభ్యు లు నాయబ్, స్కూల్ విద్యాకమిటీ చైర్మన్ ఏ.కవిత, ఆవాజ్ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదిత రులు పాల్గొన్నారు.

## వృద్ధులకు ట్రై సైకిల్ పంపిణీ

### మండల టిడిపి ప్రధాన కార్యదర్శి నీలం మల్లికార్జున యాదవ్



**ముత్తుకూరు, నవంబర్ 21, ప్రభాతవార్త** సర్వేపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో స్వర్ణభారత్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ముత్తుకూరు మండలం మల్లూరు గ్రామ వృద్ధులు, వికలాంగులకు మండల ప్రధాన కార్యదర్శి నీలం మల్లికార్జున యాదవ్, గ్రామ అధ్యక్షుడు నీళ్ళ రాంబాబు ట్రై సైకిళ్ళు పంపిణీ చేసారు. సాగిరాజు శంకర్, మల్లూరు పంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణ, అక్కయ్యగారి ఏడుకొండలు, గుంజి శ్రీను, నీళ్ళ చలపతి, నీళ్ళ శ్రీనివాసులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదినారాయణను కాకాణి పరామర్శ



**మనుబోలు నవంబర్ 21, ప్రభాతవార్త** సర్వేపల్లి నియోజకవర్గం, మను బోలు మండలం, కట్టువపల్లి గ్రామానికి చెందిన వైయస్సా ర్ కాంగ్రెస్ పార్టీ నా యకుడు గుండాల ఆదినారాయణ ఇటీవల ప్రమాద బారినపడి,కాలికి గాయమై, శస్త్ర చికి త్స చేయుంచుకున్న విషయాన్ని తెలుసుకొని ఇంటికి వెళ్లి, పరామర్శిం చిన మాజీ మంత్రివర్యులు,ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సా ర్ కాంగ్రెస్‌పార్టీ అధ్య క్షులు డా కాకాణి గోవర్ధన్ రెడ్డి గారు. తనకు అత్యంత ఆప్తుడు, వైయస్సా ర్ కాం గ్రెస్ పార్టీకి ఎల్లవేళలా మద్దతునిచ్చే ఆదినారాయణ త్వరగా కోలుకోవాలని ఆకాం క్షించిన కాకాణి.

## విజయవంతంగా మెడికవర్లో ఈబీయుఎస్

**నెల్లూరు, నవంబర్ 21, ప్రభాతవార్త** ఊపిరితిత్తులకు సంబంధించిన జబ్బులకు అధునాతన ఎండో బ్రోన్సి యల్ అల్ట్రాసౌండ్(ఈబీయుఎస్) ప్రొసీజర్స్ చేసి ఇప్ప టి వరకు 50 మందికి, వారి ప్రాణాలు కాపాడమని ఇందుకు గర్వంగా ఉందని మెడికవర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్, క్రిటికల్ కేర్ స్పెషాలిస్ట్ డాక్టర్ కాటంరెడ్డి కాశిక్‌రెడ్డి తెలిపారు. తీవ్ర ఆయాసంతో తమ ఆసుపత్రికి వచ్చిన నగరానికి చెందిన 70 ఏళ్ల వృద్ధుడికి గురువారం ఈబీఎస్ ద్వారా ఊపిరితిత్తులలో ఉన్న గడ్డను తొలగించారు. ఈ సందర్భంగా డాక్టర్ కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరులో అధునాతన పల్మనరీ డయాగ్నోస్టిక్స్ ఊ కలిగిన ఎకైక ఆసుపత్రి మెడికవర్ అన్నారు. క్షయ వ్యాధి, కేన్సర్ల దాతిలో విస్తరించిన తోపతిన కణుపులు(గడ్డలు)లతో సహా ఊపిరితిత్తులలో విస్తరించిన వ్యాధులను ఎండో బ్రోన్సి యల్ అల్ట్రాసౌండ్(ఈబీయుఎస్) ఇర్వాసివ్ పక్రియ ద్వారా నిర్ధారించి సర్జరీలు చేస్తామన్నారు. ఈ మెషిన్ ద్వారా ఖచ్చితమైన ముం దస్తు రోగనిర్ధారణ చేసి రోగిని సంరక్షించవచ్చున్నారు. ఈ యంత్రాన్ని ఏర్పాటు చేసిన అతి తక్కువ కాలంలోనే 50 మంది రోగుల ఆరోగ్యాన్ని పరిరక్షించడం ఎంతో సంతోషానిచ్చిందన్నారు. రోగుల ఆరోగ్యాన్ని కాపాడటంలో ఆధునిక వైద్య పరికరాలను తమకు సమకూర్చుతున్న మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రిలో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు అంక ితభావంతో పని చేసే సిబ్బంది ఉన్నందువల్ల నాణ్యమైన వైద్య సేవలంది స్తున్నామన్నారు.

## బీరువా తాళాలు పగలగొట్టి 10 సవర్ల బంగారు నగలు చోరీ

**దగదర్తి నవంబర్ 21 ప్రభాతవార్త** దగదర్తి గ్రామంలోని అబ్బూరి మోహన్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడి పది సవర్ల బంగారు నగలలను గురువారం చోరీ చేయడం జరిగింది దగదర్తి పోలీసుల వివరాలు మేరకు దగదర్తి గ్రామానికి చెందిన అబ్బూరి మోహన్ పని మీద గురువారం ఉదయం నెల్లూరుకి వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి రాగా గుర్తుతెలియని దుండగులు ఇంటి తలుపులు పగలగొట్టి ఇంటిలోకి ప్రవేశించి ఇంటిలో ఉన్న బీరువా తాళాలను పగలగొట్టి బీరువాలోని వస్తువులను చిందర వందర చేసి అందులోని సుమారు 10 సవర్ల బంగారు నగలను చోరీ చేయడం జరిగింది దగదర్తి ఎస్సై జంపని కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## నేడు వైభవంగా అయ్యప్ప స్వామి పడి పూజ

**పొదలకూరు, నవంబర్ 21, ప్రభాతవార్త :** పొదలకూరు పట్టణంలో ఈ నెల 22వ తేది శుక్రవారం రామమందిరం దగ్గర అయ్యప్ప స్వామి వారి పడిపూజ అంగరంగ వైభవంగా శివసాయి యూత్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి, శివస్వామి, గోవిందస్వామి, మాలధారణ స్వాములు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.




## గిరిజన బిడ్డల కళ్లల్లో ఆనందం

- ఆధార్ కార్డుల్లో బర్త్ డేట్స్ లేకపోవడంతో స్కూల్ అడ్మిషన్స్‌లో ఆటంకం
- విద్యార్థులకు అందే ప్రభుత్వ ప్రోత్సాహకాలకు దూరం
- ఒక్క ఇందుకూరుపేట మండలంలోనే 600కు పైగా బర్త్ సర్టిఫికేట్ లేని విద్యార్థులు
- సమస్య తీవ్రతపై శాసనసభలో ప్రస్తావన
- స్పెషల్ డ్రైవ్ ద్వారా 511 మంది గిరిజన బిడ్డల ఆధార్ కరెక్షన్స్, బర్త్ సర్టిఫికేట్స్ అందజేసిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**ఇందుకూరుపేట, నవంబర్ 21, ప్రభాతవార్త** ఒకరు ఇద్దరు కాదు వందల సంఖ్యలో గిరిజన వి ద్యార్థినీ ,విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి నెల్లూరు మాగుంట లేఅవుట్‌లోని వీపీఆర్ నివాసానికి తరలి వచ్చారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి పుష్పగుచ్చాలిచ్చారు. కేక్‌కట్ చేసి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు స్టడీ కిట్స్ అందజేసే కార్యక్రమంలో భాగంగా ఇందుకూరుపేట వెళ్లిన సందర్భంగా ఇందుకూరుపేట మండలంలో దాదాపు 600 మంది గిరిజన బాల బాలికలకు బర్త్ సర్టిఫికేట్స్, ఆధార్ కార్డులు లేని కారణంగా వాళ్ళు కొన్ని ప్రభుత్వ పథకాలకు అనర్హులు అవుతున్నారన్న తన దృష్టికి వచ్చిందన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి వద్ద వివరాలు ఆరా తీస్తే భారత పౌరులకు ఆధార్ కార్డులా విద్యార్థినీ, విద్యార్థుల కోసం జాతీయ స్థాయిలో అపార్ ద ఆటోమేటెట్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రి అనే యూనిక్ ఐడీ ప్రవేశపెట్టిందని, లేకపోతే స్కూళ్లలో అడ్మిషన్ కూడా కష్టమని తెలిసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన అపార్ ఐడీ లేకపోతే విద్యార్థులకు ప్రభుత్వం అందజేసే ప్రోత్సాహకాలు అందవని తెలిశాక మనసు కలిచి వేసిందన్నారు. అసలే నిరక్షరాశ్యత పైగా స్థిర నివాసాలంటూ లేక కాలువ గట్ల మీద, రొయ్యల చెరువుల కాడ ఉంటూ జీవనం సాగించే వారిలో కొంత మందికి అసలు ఆధార్ కార్డులే లేవన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, కొందరికి ఆధార్ కార్డులున్నా బర్త్ డేట్స్ ఉండవన్నారు. ఈ సాంకేతిక సమస్యలు గిరి పుత్రుల చదవులకు ఆటంకంగా మారాయన్నారు. గిరిజన బిడ్డల సమస్య పరిష్కారినికై ఎమ్మెల్యే హోదాలో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాలు మొదలు అసెంబ్లీ దాకా గిరిజన బిడ్డలు ఎదుర్కొంటున్న సమస్యను నాకు అవకాశం దొరికిన ప్రతి చోట ప్రస్తావించానన్నారు. గిరిజన బిడ్డల చదువులకు ఆటంకంగా మారిన ఆధార్ కార్డు అప్డేట్ సమస్యపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించినట్లు ఆమె వెల్లడించారు. ఆధార్ అప్డేట్ సమస్యను స్పెషల్ కేస్‌గా పరిగణించి ప్రత్యేక ఆదార్ సెంటర్స్ ఏర్పాటు చేసే దిశగా ఆదేశాలిచ్చారన్నారు. అధికారులు, స్థానిక టీడీపీ నాయకులు ప్రత్యేక చొరువ తీసుకుని ఇందుకూరుపేట మండలంలో గ్రామాల వారీగా గిరిజన పిల్లల వివరాలు సేకరించి దాదాపు 500 లకు పైగా పిల్లలకు సంబంధించిన ఆధార్ అప్‌డేట్స్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ఇందుకూరుపేట మండలంలో వందలాది మంది గిరిజన బాల బాలికలు చదు వులకు సంబంధించి మార్గం సుగమం చేయడంలో సహాయ సహకారాలు అందించిన అధికారులు, నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఇందు కూరుపేట మండలంలో విజయవంతంగా పూర్త యిన గిరిజన పిల్లల ఆధార్ అప్‌డేట్స్ కార్యక్రమాన్ని కోవూరు నియోజకవర్గంలో అన్ని మండలాలలో నిర్వహిస్తామన్నారు. తనకు ముందస్తు శుభా కాంక్షలు అందజేసిన గిరిజన పిల్లలు చదువులలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు. బర్త్ సర్టిఫికేట్లు, ఆధార్ కరక్షన్ల ద్వారా తమ బిడ్డల బడి బాటకు మార్గం సుగమం చేసిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నా యకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణారెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, చెంచు కిషోర్ యాదవ్, జనసేన నాయకులు గుడి హరికుమా ర్‌రెడ్డి, ఇందుకూరుపేట మండల ఎంపీడీఓ నాగేంద్ర, మండల పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## కొత్త ఇళ్ళ మంజూరుకు సర్వే

**బుచ్చి నవంబర్ 21 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఇళ్ళు మంజూరు చేసేందుకు సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ల ద్వారా సర్వే నిర్వ హిస్తుంది.ఈవిషయం మీద అవగాహన కల్పించేందుకు అందరు ఇంజనీరింగ్ సహాయకులతో ఎంపిడిఓ శ్రీహరి సమావేశం నిర్విహ్యించారు. ప్రతి గ్రామ సచి వాలయం పరి ధిలోని సొంత ఇల్లు లేని వారి వివరాలు యాప్ ద్వారా ఇంజ నీరింగ్ అసిస్టెంట్లు స్వీకరిం చాలని,ఈ సర్వే గురించి గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తెలియజేశారు. ఇల్లు లేని వారి కుటుంబసభ్యులతో ఆధార్ కార్డులతో సచివాలయంలో సంప్రదించ వలయునని తెలిపారు. హౌసింగ్ ఏఇ పెంచలయ్య, వర్క్ఇనస్పెక్టర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## గ్యాస్ లీక్ అగ్ని ఆహుతికి రూ.15 లక్షల ఆస్తి నష్టం



**విడవలూరు, నవంబర్ 21, ప్రభాత వార్త** మండల ఊటుకూరు పెద్దపాలెం గ్రామంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో బంగారం, నగదు, దస్తావేది పత్రాలు, గృహ పరకరణాలు అగ్నికి ఆహుతై సుమారు 15 లక్షలు ఆస్తి నష్టం కలిగిందని బాధితులు పాపం గారి నాగరాజు, సుజాతమ్మలు తెలిపారు. కూలి పనులు చేస్తూ రూపాయికి రూపాయి కూడా పెట్టి ఇల్లు నిర్మాణం పనులు చేసుకుంటున్నాం ఈ క్రమంలో ప్రక్కనే రేకులతో ఇల్లు ఏర్పరచుకున్నాం బుధవారం రాత్రి బంధుమిత్రుల ఇంటికి వెళ్ళగా ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్ లీక్ అయి శబ్దం వచ్చి మంటలు చెలరేగిపోయాయి. స్థానికుల సహకారంతో అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేసి మంటలను అదుపు చేశారు. అప్పటికే నూతన ఇంటి నిర్మాణం స్లాబ్ కొరకు దాచుకున్న డబ్బు బూడిదైపోయి , బంగారం కరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదృష్టవశాత్తు ఎవరికి ప్రాణ నష్టం జరగలేదు కట్టుబట్టలతో వీధిన పడ్డ బాధితుల కుటుంబాన్ని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆదుకోవాలని కోరుతున్నారు. టిడిపి యువనాయకులు మీనంగారి బాబు, సర్పంచ్ మేకల ప్రసన్న,ఎంపీటీసీ అక్కయ్య గారి బుజ్జమ్మ, పలువురు పరామర్శించారు.

